


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 5 అక్టోబర్ 2025 10 పేజీలు





# దసరా సందడితో ఊపందుకున్న
# స్థానిక ఎన్నికల ప్రచారం

- పండుగ ఉత్సాహంలోనే అభ్యర్థుల ఇంటింటి ప్రచారం
- శమీ పూజా వేదికలే రాజకీయ వేదికలుగా మారిన దృశ్యం

సూర్య, శంకరపట్నం

గ్రామాల్లో దసరా పండుగ సందడిలోనే స్థానిక సంస్థల ఎన్నికల హడావిడి నెలకొంది. దసరా సందర్భంగా ఊర్లకు చేరుకున్న ప్రజలను, ముఖ్యంగా ఉద్యోగాలు, ఉపాధి కోసం పట్టణాలకు వెళ్లిన వలసదారులను ఈసారి ఆశావహులు నేరుగా కలుసుకునే అదృష్టం దక్కించుకున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ కూడా ఈ సీజన్‌కే రావడంతో అభ్యర్థుల ప్రచారం మరింత ఊపందుకుంది.గ్రామాల్లో ఆశావహులు ఇంటింటికి తిరుగుతూ, ఓటర్ల క్షేమం అడుగుతూ, కుటుంబ సభ్యులతో పలకరిస్తున్నారు. "నమస్తే అన్నా అక్క బాగున్నారా? పిల్లలు ఎలా ఉన్నారు? పండగకు వచ్చారా?" అని ఆప్యాయంగా పలకరించి, ఎన్నికల్లో పోటీ చేయబోతున్న విషయాన్ని తెలియజేస్తూ తమకు ఓటు వేయమని కోరుతున్నారు. పండుగ సందడిలో ఈ విధంగా కలవడం వల్ల ఓటర్లతో మరింత అనుబంధం పెరిగి మద్దతు ఖాయమవుతుందని భావిస్తున్నారు. 2లో



## ఆఖరి మజిలీకి కష్టం....



- పూర్తయిన నిరుపయోగంగా వైకుంఠధామం
- పలు గ్రామాల్లో కాటికి కారు చీకటే..!

సూర్య, వీణవంక

(వివరాలు 2లో)

## మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత ప్రచారం చేయండి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య, కరీంనగర్ ప్రతినిధి 2లో



# దసరా సందడితో ఊపందుకున్న స్థానిక ఎన్నికల ప్రచారం

సూర్య, శంకరపట్నం

**- గత ఎన్నికల కష్టాలు - ఈసారి కలిసొచ్చిన పండుగ**

గతంలో గ్రామానికి రాని ఓటర్లను పట్టణాల్లో వెతికి, రవాణా ఖర్చులు చెల్లించి ఊర్లకు రప్పించాల్సి వచ్చేది. ఈసారి పండుగ కారణంగా ఓటర్లు సహజంగానే సొంత ఊర్లకు చేరుకోవడంతో అభ్యర్థులు ఆ ఇబ్బందిని ఎదుర్కోకుండా నేరుగా ప్రచారం జరుపగలుగుతున్నారు. దీంతో ఈసారి ఎన్నికల వాతావరణం ఆశావహులకు అనుకూలంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**- శమీ పూజా వేదికలే ప్రచార వేదికలు**

దసరా ఉత్సవాల్లో భాగంగా జరిగే శమీ పూజలు ఈసారి రాజకీయ వేదికలుగా మారాయి. గురువారం నాడు కూడళ్లలో, దేవాలయాల వద్ద, చౌరస్తాలలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఒకేసారి ఎక్కువమంది ఓటర్లను కలిసే వేదికగా ఈ పూజా కార్యక్రమాలు అభ్యర్థులకు దక్కాయి. ఓటర్లతో ఒకచోటే



కలిసిపోవడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువమందికి చేరువయ్యారు.

**- విందులతో ఓటర్ల ఆకర్షణ**

ఇక పట్టు ఉన్న కార్యకర్తలకు, గ్రామ పెద్దలకు ప్రత్యేక విందులు ఏర్పాటు చేయడం, బయట ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులను కూడా కలవడం ద్వారా అభ్యర్థులు తమ పట్ల అనుకూల వాతావరణం కల్పించేందుకు శ్రమిస్తున్నారు. గురు, శుక్రవారాల్లో అనేక గ్రామాల్లో విందులు ఏర్పాటు చేసి ఓటర్లను ఆకట్టుకున్నారు. పండుగ వాతావరణంలో విందులు మరింత రుచిగా మారాయి.

**- ఎన్నికల హడావిడి - సాంస్కృతిక ఉత్సవాల కలయిక**

దసరా పండుగ ఉత్సాహం, స్థానిక ఎన్నికల హడావిడి కలగలసి గ్రామాల్లో ప్రత్యేక వాతావరణం నెలకొంది. ఒకవైపు బతుకమ్మలు, దసరా వేడుకలు జరుగుతుండగా, మరోవైపు అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ, సభలు నిర్వహిస్తూ, విందులు ఏర్పాటు చేస్తూ ఓటర్ల మద్దతు కోరుతున్నారు.

**- అభ్యర్థుల ధీమా**

ప్రస్తుత వాతావరణం తమకే అనుకూలమని ఆశావహులు నమ్ముతున్నారు. ఇప్పుడే ఓటర్లను కలవడం, వారి క్షేమం తెలుసుకోవడం ద్వారా సంబంధాలు బలపరుచుకుంటున్నామని చెబుతున్నారు. ఎన్నికల పోలింగ్‌కు ముందు మరోసారి కలిసినప్పుడు మద్దతు ఖాయమని అభ్యర్థులు ధీమాగా ఉన్నారు.

# ఆఖరి మజిలీకి కష్టం....

**- పూర్తయిన నిరుపయోగంగా వైకుంఠధామం**

**- పలు గ్రామాల్లో కాటికి కారు చీకటే..!**

సూర్య, వీణవంక



ఆఖరి మజిలీ సజావుగా సాగాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి వైకుంఠ ధామాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. నాలుగేళ్ల క్రితం ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో నిధులు కేటాయించింది. నాలుగేళ్ల క్రితం పనులు చేపట్టిన కొన్ని వైకుంఠధామాల్లో పనులు పూర్తయిన వైకుంఠ ధామాల్లో నీటి వసతి, విద్యుత్ సౌకర్యం లేక నిరుపయోగంగా మారా యి. పూర్తిగా వినియోగంలోకి రాకుండానే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. వైకుంఠ ధామాల నిర్వాహణపై అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. నాలుగేళ్ల క్రితం ఆర్భాటంగా వైకుంఠధామాల నిర్మాణం చేపట్టారు. నిర్మించిన వాటికి నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. వైకుంఠధామాల వద్ద విద్యుత్ సౌకర్యం లేక బోరు మోటార్లు నడవని పరిస్థితి నెలకొంది. బోరు మోటార్లు పనిచేయక పోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకోవాల్సి వస్తుంది. విద్యుత్ కనెక్షన్ కోసం అధికారులను అడిగితే గ్రామానికి వైకుంఠధామాలు దూరంగా ఉన్నందున ఖర్చు ఎక్కువ అవుతుందని అధికారులు చెప్తున్నారు. కానీ వీణవంక మండలంలోని మల్లన్న పల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన వైకుంఠధామం ఊరికి రెండు కిలోమీటర్ల దూరం ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఆ వైకుంఠధామంలో పారిశుద్ధ్యం నిర్వహణ లేక చెట్లు పెరిగిపోవడంతో గ్రామ ప్రజలు చనిపోయిన వ్యక్తులను అక్కడికి తీసుకెళ్లకుండా రోడ్డు పైనే దహనం చేస్తున్నారు. దీంతో వాహనదారులు, రాత్రి వేళల్లో పొలాల వైపు వెళుతున్న రైతులు భయాందోళన చెందుతున్నారు.

**- వృధాగా మారిన భవనాలు...**

వీణవంక మండల కేంద్రంలోని పలు గ్రామాల్లోని



స్మశాన వాటికల్లో మహిళలు, పురుషులు స్నానా లు చేయడానికి వేర్వేరుగా స్నానపు గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ఇతర గదులు నిర్మించారు. అన్ని హంగులతో నిర్మించినప్పటికి వాటికి నీటి వసతి కల్పించలేదు. దీంతో స్మశాన వాటికల వద్ద నీటి కోసం ట్యాంకర్లు ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. లేదంటే సమీపంలోని వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లక తప్పదు. దహన సంస్కారాలు అరకొర వసతుల మధ్య పూర్తి చేసుకోవాల్సిన పరిస్థితి దాపురిం చింది. రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరుతున్నాయి.




**- ప్రభుత్వం పైనే భారం...**

వైకుంఠధామాలు గ్రామాలకు దూరంగా ఉన్నా యి. గ్రామం నుంచి వైకుంఠధామాల వరకు కరెంట్ స్తంభాలు వేయాల్సి ఉంది. గ్రామ పంచాయతీలు విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసేం దుకు పంచాయతీ నిధులు ఖర్చు చేయాల్సి ఉంది. ఇందు కోసం రూ. 1 లక్ష నుంచి మూడు లక్షల రూపాయల వరకు ఖర్చు అవు తుందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతు న్నారు. గ్రామపంచాయతీ పై అదనంగా భారం పడే అవకాశం ఉండడంతో ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా వైకుంఠధా మాలు వృథాగా మారుతున్నాయి. రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన వైకుంఠధామాలకు విద్యుత్ సౌకర్యంతో పాటు వసతులు కల్పించక పోవ డంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్మశాన వాటికలకు సరైన సౌకర్యం కల్పించడానికి స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో మాట్లాడి సౌకర్యాలు కల్పించి వైకుంఠధామాలను వినియో గంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని, అలాగే వసతులు కూడా పూర్తి స్థాయిలో కల్పించి ప్రజ లకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సూర్య, హుజూరాబాద్

హుజూరాబాద్ పట్టణ శివారులోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో కాకతీయ ఉన్నత పాఠశాల 2013-14లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు పాఠశాలలో చదువుకున్న నాటి సంగతులను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం తాము ఏం చేస్తున్నామో పరిచయం చేసుకొని తమ అభివృద్ధికి పాటుపడ్డ ఉపాధ్యాయుల కృషిని గుర్తు చేసుకున్నారు. అనంతరం నాడు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ బి.రాజ్ కుమార్, డైరెక్టర్లు వెంగల్ రావు, రాంబాబు, ఉపాధ్యాయులు పోగుల రాజయ్య, అజ్మత్ అలీ, బండారి రమేష్, శ్రీపతి కిరణ్, తిరుపతి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మత్తు పదార్థాల అనర్థాలపై

# విస్తృత ప్రచారం చేయండి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

సూర్య, కరీంనగర్ ప్రతినిధి




నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరు వరకు విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల అనర్థాలపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలో నిర్వహించవలసిన వివిధ కార్యక్రమాలపై మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీ సమా వేశం నిర్వహించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జరిగిన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యువత, విద్యా ర్థులు మాదక ద్రవ్యాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. అక్టోబర్ నెలాఖరు వరకు జిల్లాలో విస్తృతంగా అవగా హన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించాలని అన్నారు. పోలీస్, ఎక్సైజ్, డిఆర్డిఓ, మెప్మా, విద్య, మహిళా భివృద్ధి, శిశు సంక్షేమం, తదితర శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, మెడికల్ కళాశాలల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. మాదకద్రవ్య వ్యతిరేక సందేశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్య రహిత భారత్ గురించి యువతకు వివరించేలా డ్రాయింగ్ కాంపిటీషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. పెద్ద ఎత్తున మారథాన్ నిర్వహించి మాదక ద్రవ్యాల అనర్థాలపై ప్రజలకు సందేశం ఇవ్వాలని సూచించారు. సామూ హిక ప్రతిజ్ఞ చేయించాలని, ప్రతిజ్ఞను సూచించే ఆన్లైన్ క్యూఆర్ కోడ్ ను జనసందోహం ఉన్నచోట్ల ప్రదర్శించాలని సూచించారు. అనంతరం నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞకు సంబంధించిన క్యూఆర్ కోడ్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎన్ వై కె కోఆర్డినేటర్ రాంబాబు, నాకార్డ్ విభాగం సిఐ పుల్లయ్య, డిసిపిఓ ఫర్వీన్, సిడిపిఓ సబిత, విద్యాశాఖ కోఆర్డినేటర్ ఆంజనేయులు, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సంపత్, ఎస్ఐ పాషా, నషా ముక్త్ భారత్ కమిటీ మెంబర్లు కేశవరెడ్డి, రాజేందర్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ జడ్పీటిసి బక్కారెడ్డి మృతి

సూర్య, హుజూరాబాద్ రూరల్



హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన మాజీ జడ్పీటిసి సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిదం బక్కారెడ్డి శని వారం అనారోగ్యంతో మృతి చెందారు. బక్కారెడ్డి హుజూరాబాద్ ప్రాంత రాజకీయ నాయకులలో అత్యంత సీనియర్ నాయకుడు. కందుగుల గ్రామ సర్పంచ్‌గా, ఎంపిటిసి సభ్యుడుగా, హుజూరాబాద్ సింగిల్ విండో చైర్మన్‌గా, హుజూరాబాద్ మండల జడ్పీటిసిగా ఆయన పని చేశారు. 35 సంవత్సరాల ఆయన రాజకీయ జీవితంలో మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు కు అత్యంత సన్నిహితుడుగా ఉన్నారు. ఆయన సతీమణి ప్రభావతి రెడ్డి సైతం గ్రామ సర్పంచ్ గా పని చేశారు. ఆయనకు ఇద్దరు కుమారులు. బక్కారెడ్డి మృతితో కందుగులలో విషాదఛాయలు అలుముకున్నాయి.

**- బక్కారెడ్డి మృతి పట్ల ప్రముఖుల సంతాపం...**

మాజీ జడ్పీటిసి సభ్యులు పడిదం బక్కారెడ్డి మృతి పట్ల హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు, హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వి. సతీష్ కుమార్, కాంగ్రెస్ ఇంచార్జ్ వి. ప్రణవ్ బాబు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బెల్లి రాజయ్య, జయన్న ఫౌండేషన్ చైర్మన్ జయపాల్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

## నూతన నియామకం

సూర్య, కరీంనగర్



ఆర్జీవన్ మానవ హక్కుల, అవినీతి నిరోధక సంస్థ తెలం గాణస్టేట్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ దుర్గం శివ కుమార్‌నిమానవ హక్కుల సంస్థ,అవినీతి నిరోధక సంస్థ జాతీయఅధ్యక్షులు దేవానంద నాయుడు,నేషనల్ సెక్రటరీ శ్రీనివాస్ నియమించడంజరిగింది. ఈ సందర్భంగా దుర్గం శివకుమార్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు.

# సనాతన ధర్మంతోనే విశ్వ కళ్యాణం

## - దేశహితమే సంఘ లక్ష్యం

**సూర్య చందుర్తి**



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చందుర్తి మండలం మల్యాల గ్రామంలో విజయదశమి ఉత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నమనేని ఆంజనేయ రావు రిటైర్డ్ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు ప్రధాన వక్తగా జగిత్యాల జిల్లా సంఘచాలక్ మాననీయ శ్రీ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ దేశ ఉన్నతి కోసం ఎలాంటి స్వార్థం లేకుండా ఆర్ఎస్ఎస్ ఎంతో కృషి చేస్తుంది అని దానిలో అందరం భాగస్వాములు కావాలని అన్నారు. మననీయ జిల్లా సంఘచాలక్ మాట్లాడుతూ భారతదేశ హిందూ దేశమని, హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలని వారు తెలిపారు.ప్రపంచానికి జ్ఞానాన్ని అందించినది భారతదేశమని, అందుకే ఈ దేశాన్ని జ్ఞానభూమి అని కొన్ని లక్షల సంవత్సరాలుగా ప్రపంచానికి మార్గదర్శనం చేస్తూ విశ్వ గురువుగా ఉంది అని, భారతదేశం అనేది పుణ్యభూమి అని ఈ దేశంలో దేవతలు పుట్టి తిరిగారని, అందుకే ఋగ్వేదంలో దుర్లభం భారతి జన్మ మానస తత్రుదుర్గం అని, ఈ దేశంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టమని, స్వామి వివేకానంద విశ్వమాత సభలో మాట్లాడిన తర్వాత ఈ నేలపై నేరుగా పాదం మోపకుండా నేలపై పోర్లాడడం జరిగింది అని అలాంటిది ఈ పుణ్యభూమి అని వారు అన్నారు. ఇలాంటి దేశం ఎందుకు బానిసత్వంలోకి వెళ్లిందని చరిత్రను పరిశోధించిన డాక్టర్ హెగ్డేవార్ ఈ దేశ ప్రజల మధ్య ఐక్యత, ఈ దేశం నాది అనే భావన లేని కారణంగానే ఈ స్థితిలో ఉందని, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూనే వచ్చిన స్వాతంత్రం పోకుండా ఉండడానికి, హిందూ ధర్మాన్ని కాపాడడం కోసం, ఈ దేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లడానికి, సంఘ శాఖ ద్వారా వ్యక్తి నిర్మాణం, జాతీయ భావాలను పెంపొందించాలని 1925లో రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ఐదు ఆరు మంది చిన్న పిల్లలతో సంఘాన్ని స్థాపించడం జరిగిందని వారు చెప్పారు. ఇలా స్థాపించిన సంఘం అనేక ఒడిదురుకులను ఎదుర్కొని, ఈ వంద సంవత్సరాల కాల వ్యవధిలో స్వయం సేవకుల కృషితో ఎన్నో విజయాలను సాధించిందని, ప్రస్తుతం సమాజంలో కూడా మార్పు దిశగా పంచ పరివర్తన కార్యక్రమాలను సంఘం కొన్ని సంవత్సరాల నుండి పనిచేస్తుందని, ఈ శతాబ్దిలో ప్రతి గ్రామంలో శాఖ నిర్వహించుకోవాలని, సంఘం యొక్క సిద్ధాంతాన్ని అందరికీ అర్థమయ్యే విధంగా చేయాలని, ఈరోజు మీకు పరిచయమైనది ఇంకా మనం మిత్రులు కావచ్చు మన బంధువులు కావచ్చు మన వాళ్లు కావచ్చు అందరికీ తెలియజేసి మునుముందు జరిగే కార్యక్రమాల్లో అందరం పాల్గొందామని ఆ ఈశ్వరుని యొక్క ఆశీస్సులు మనపై ఉంటాయని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, దేశ నిర్మాణంలో మన వంతు పాత్ర పోషిద్దామని మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల, కట్ట లింగంపేట, లింగంపేట గ్రామ స్వయం సేవకులు,గ్రామ ప్రజలు, యువకులు పిల్లలు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గాదేవి శోభయాత్ర...

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో దుర్గా నవరాత్రుల సందర్భంగా నెలకొల్పిన దుర్గామాతలను వివిధ రూపాల్లో అలంకరించి నవరాత్రులు పూజలు చేసి ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

**- నర్మాలలో...**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో 7స్టార్ యూత్ ఆధ్వర్యంలో, దుర్గాదేవి శోభాయాత్ర కన్నుల పండువగ నిర్వహించారు. దుర్గాదేవి దీక్ష స్వాములు,యువకులు చిన్నారులు మహిళలు



కోలాటం డీజే చప్పుళ్లతో అంగరంగ వైభవంగా దుర్గాదేవి శోభ యాత్ర గ్రామంలోని విధులగుండా ఘనంగా నిర్వహించారు. మహిళల కోలాటాల మధ్య శనివారం దుర్గా దేవిని ఎగువ మానేరు జలాశయంలో నిమజ్జనం చేశారు.

## తాగి వాహనం నడిపితే చర్యలు తప్పు...

**- ఎస్సై వేముల లక్ష్మణ్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని ఎస్సై వేముల లక్ష్మణ్ హెచ్చరించారు. శనివారం వీర్నపల్లిలో ఎస్సై ఆధ్వర్యంలో వాహన తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వేముల లక్ష్మణ్ మాట్లాడుతూ.. యువత మద్యం తాగి వాహనం నడపొద్దన్నారు. చాలా మంది తాగి బండి నడిపి అమాయకుల ప్రాణాలను ప్రమాదంలో పడేస్తున్నారని చెప్పారు. తద్వారా దేశంలో ఏడాదికి వేల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు.ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## వయోధికుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రపంచ వయోధికుల దినోత్సవం,దసరా ఆత్మీయ సమ్మేళనం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్,గీతా ప్రచార సేవా సమితి చేపూరి బుచ్చయ్య,కోడం నారాయణ అధ్యక్షతన డాక్టర్ జనపాల శంకరయ్య కార్యనిర్వహణలో చేనేత వస్త్ర వ్యాపార సంఘంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్డీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ 2007లో భారత ప్రభుత్వం ఆమోదించిన తల్లిదండ్రుల,వయోధికుల,సంక్షేమ చట్టం చాలా బలమైనదనీ,తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదే నిర్లక్ష్యం చేస్తే, ఆవేదనకు గురి చేస్తే వారి ఆస్తులను సెక్షన్ 23 ప్రకారం ఆర్డీవో జప్తు చేయడం జరుగుతుందన్నారు.సెక్షన్ 21 ప్రకారం ఆస్తుల సంరక్షణ బాధ్యత పోలీస్ శాఖ చూస్తుందనీ, చట్టంలో రెండు అంశాలు ఉన్నాయి.ఒకటి సెక్షన్స్ ప్రకారం పిల్లల పై చర్యలు తీసుకోవడం,సంక్షేమం అంటే ప్రభుత్వ భాద్యత ఎవరూ దిక్కులేని వారికి ఆశ్రమ వసతులు పోషణ బాధ్యతలు చేపట్టడం ప్రభుత్వం విధి అని వివరించారు.ముఖ్య అతిథిగా ఆర్డీవో మాట్లాడుతూ వయోదిక్కుల దినోత్సవ సందర్భంగా దసరా ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ సీనియర్ సిటిజన్ లను పిల్లలు ఎలాంటి ఆవేదనకు గురిచేసిన సంఘము ద్వారా,ప్రత్యేకంగా గాని ఆర్జీ పెట్టుకునినచో సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బివై నగర్ హనుమాన్ మందిర్ అధ్యక్షుడు మోతిలాల్,చిన్మయ మిషన్ అధ్యక్షులు సజ్జనం శ్రీనివాస్,గాయత్రీ పరివార్ వ్యవస్థాపక అధ్యక్షులు బాదం ప్రకాష్,గౌరీశెట్టి ఆనందం, అంకారపు జ్ఞానోబా,వేములవాడ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు డాక్టర్ పి.సత్యనా రాయణ, మిట్టపల్లి రాములు,నారాయణ,అంకారపు కృష్ణహరి బుర్ల సారంగం,నల్ల శ్రీనివాస్ సుమారు 50 మంది వరకు పాల్గొన్నారు.

## చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిపై వేటు

**సూర్య చందుర్తి**

చందుర్తి ప్రాథమిక వైద్యాధికారి సురేష్ సమయపాలన పాటించకపోవడంతో పాటు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో జిల్లా వైద్యాధికారి సురేష్‌ను రుద్రంగి మండలం మానాల ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు. సురేష్ మానాలకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో గంభీరావుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డికి చందుర్తి పీహెచ్ సి బాధ్యతలు అప్పగించారు.

## సూర్య ప్రభ వాహనంపై ఊరేగిన స్వామివారు

**సూర్య సిరిసిల్ల టౌన్**



వెంకన్న బ్రహ్మోత్సవాలు సిరిసిల్లలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. వెంకటేశ్వర స్వామి సతి సమేతంగా శనివారం రోజున మూడు వాహనాలపై పురవీధుల గుండా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.శ్రీ శాల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సతీసమేతంగా మూడు వాహనాలపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సూర్యప్రభ వాహనంపై, మధ్యాహ్నం రంగనాయక తిరుప్పోలం,సాయంత్రం చంద్రప్రభ వాహనంపై శ్రీనివాసుడు సతీసమేతంగా మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. వేద మూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నేడు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆండలమ్మ వారికి పద్మశాలీల ఆధ్వర్యంలో ఒడి బియ్యం సమర్పణ,సాయంత్రం గజవాహనంపై స్వామి వారు ఊరేగనున్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**సూర్య గంభీరావుపేట**

ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గంభీరావుపేట ఎస్ఐ అనిల్ కుమార్ పట్టుకున్నారు. శనివారం గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామానికి చెందిన భూపతి మధుసూదన్ ఎగువ మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ట్రాక్టర్‌లో ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## బీఆర్ఎస్ నేత అకాలమరణం తీరని లోటు

**- చల్మెడ లక్ష్మీనరసింహారావు**

**సూర్య, వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి వార్డుకు చెందిన మాజీ గ్రామ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త వేములవాడ (కమ్మరి) శ్రీనివాస్(47) గుండెపోటుతో మృతిచెందగా, వారి భౌతిక కాయానికి శనివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మృతి పై సంతాపం వ్యక్తం చేసి, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం నింపారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే ప్రాణమని శ్రీనివాస్ చెప్పేవాడని, గుండెపోటుతో అకాల మరణం చెందడం చాలా బాధాకరం అన్నారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, నాయకులు నీలం శేఖర్, వాసాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, జోగిని శంకర్ తదితరులు ఉన్నారు.

## వీర్నపల్లి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వీర్నపల్లి బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు మలోత్ లక్పతి పిలుపునిచ్చారు. వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం ముఖ్య కార్య కర్తల సమావేశాన్ని నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి బీజేపీ జెండాను ఎగురవేయాలన్నారు. మండల జడ్పీటీసీగా పోటీ చేస్తున్న అభ్యర్థుల పేర్లను కార్యకర్తలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, బట్టు పీరియా, ఉపాధ్యక్షులు లింబాద్రి, రాజు నాయక్, బూత్ అధ్యక్షులు మాలోత్ ప్రకాష్, బోడ వెంకటేష్, తిరుపతి, మాచర్ల రవి, దర్శిం సింగ్, సీనియర్ నాయకులు బండారి మహేష్, బానోత్ శ్రీనివాస్, రమేష్, దేవేందర్ రెడ్డి, రాజు, శేఖర్, తిరుపతి, లక్ష్మీరాజం, గజన్ లాల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 5 అక్టోబర్ 2025



### స్థానిక ఎన్నికల్లో
## కాంగ్రెస్ ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకోవాలి
### - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య,రాయికల్**



స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని ఎంపీపీ,జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.రాయికల్ పట్టణంలో ముఖ్య కార్యకర్తలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయికల్ మండలంలోని 14 ఎంపిటిసి స్థానాల్లో అత్యధిక మెజార్టీ సాధించి ఎంపిపి పీఠం కైవసంతో పాటు,జడ్పిటిసి సైతం కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు.నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కాంగ్రెస్ విజయకేతనం ఎగరవేస్తుందన్నారు. కార్యకర్తలు అభ్యర్థుల గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి, నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య, చింతలపల్లి గంగారెడ్డి, తలారి రాజేష్, కోడిపెల్లి ఆంజనేయులు,బొద్దం అంజిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్,సంతోష్,రాజేందర్ సాగర్, రామ్ రెడ్డి, తిరుపతి, రమేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## జువాడి రత్నాకర్ రావు సేవలు మరువలేనివి
**- ఘనంగా రత్నాకర్ రావు జయంతి వేడుకలు**

**సూర్య,కోరుట్ల రూరల్**



జువ్వాడి రత్నాకర్ రావు 98వ జయంతి వేడుకలు ఎకిన్‌పూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రత్నాకర్ రావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బద్దిసుజ మురళీధర్, బన్న రాజేష్, నల్ల శంకర్ రెడ్డి, కళ్ళెం శంకర్ రెడ్డి, జాగీలం భాస్కర్ యతిరాజ్, చౌప్పరి శంకర్, మాజీ సర్పంచ్ నల్ల శంకర్ రెడ్డి, కాశిరెడ్డి వెంకటరెడ్డి, వెంకట్, గోరుమంతుల నారాయణ, రాస భూమయ్య, వేముల వెంకటి, మ్యదరి రాజేష్, గంగ నరసయ్యలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రత్నాకర్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రజల మన్నన పొందిన నిస్వార్థ నేత జువ్వాడి
**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**



సర్పంచిగా పనిచేసినా సమితి అధ్యక్షుడిగా సేవలందించినా, రాష్ట్ర మంత్రి హోదాలో తిరిగినా ఆయన తుది శ్వాస విడిచే వరకు నిరాడంబరత, నిస్వార్థ నేతగా ప్రజల మన్ననలను పొందినది దివంగత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.శనివారం రాయికల్ పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద దివంగత మాజీ మంత్రి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచులు తంగెళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్,బాపురపు నర్సయ్య,షాకీర్,బత్తిని భూమయ్య,దాసరి గంగాధర్,మున్నూ,రాజారెడ్డి,చింతలపల్లి గంగారెడ్డి,తలారి రాజేష్,కోడిపెల్లి ఆంజనేయులు,బొద్దం అంజిరెడ్డి,ఏలేటి జలంధర్ రెడ్డి, జగదీశ్వర్,నరేష్,సాయి,సంతోష్,రాజేందర్ సాగర్, రామ్ రెడ్డి,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి జిల్లా అధ్యక్షురాలిగా దొనకొండ సుజాత నియామకం

**సూర్య, కోరుట్ల టౌన్**



తెలంగాణ జాగృతి మహిళా విభాగం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా దొనకొండ సుజాతను నియమిస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియామక పత్రం అందజేశారు.తాను గతంలో కోరుట్ల నియోజకవర్గ జాగృతి అధ్యక్షురాలిగా పనిచేశానని,తనను జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం పట్ల కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై ఉంచిన నమ్మకంతో జాగృతి అభివృద్ధికి, జాగృతి బలోపేతానికి మహిళా విభాగం బలోపేతానికి ఎంతో కృషి చేస్తానని ఆమె అన్నారు.

## బీజేపీ అభ్యర్థులను గెలిపించండి

**సూర్య, గొల్లపల్లి**



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని భారతీయ జనతా పార్టీ ధర్మపురి అసెంబ్లీ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం కోరారు. గొల్లపల్లి మండల కేంద్రంలో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూరి సత్యం మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం సబ్కా సాత్ సబ్కా వికాస్ నినాదంతో అవినీతి రహిత పారదర్శక పాలన అందిస్తోందన్నారు.జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గంలో బిజెపిని ప్రజలు అగ్రగామిగా నిలిపారని కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి లింగారెడ్డి, గంద ప్రసాదరావు, కొక్కు లక్ష్మణ్, భీమ మహేష్, బైరం నారాయణ, గుర్రం రంజిత్ రెడ్డి, ఏలేటి స్వామిరెడ్డి, సాయిని రాజు, పాదం మహేష్, పటేల్, బోనాల లక్ష్మీ కాంతం, కొండ్ర మల్లారెడ్డి, అనుమండ్ల రాఘవరెడ్డి, గంగరాజం, సాంబారి శ్రీనివాస్, ఇతర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ప్రెస్ క్లబ్, జిల్లా బాధ్యులకు ఘన సన్మానం...

**సూర్య, మెట్‌పల్లి**



గత రెండు నెలల క్రితం జగిత్యాల జిల్లకు ఐజేయు ఎన్నికలు జరుగగా ఆ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ సాజిద్ పాషా, బొనెట్టి హరీష్, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియాకు నూతనంగా ఎన్నికైన ఉపాధ్యక్షులు, మహమ్మద్ అఫ్రోజ్, కార్యవర్గ సభ్యులు బొల్లం రాజు, ఓంకారి శ్రీనివాసులను ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మమ్మద్ అజీమ్‌ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగం విజయ్, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారు దాసం కిషన్, క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పోసగాని మహేందర్, కుర్ర రాజేందర్, యానం రాకేష్, రఫీ ఉల్లా, సోహెల్, హైమద్, ముత్యాల రమేష్, విజయసాగర్, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, సభ్యులు ఆదిల్ పాషా, ఏసమేని గణేష్, ఎండి అభిద్, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్, తేలుకుంటే గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు
**- భయాందోళనలో విద్యార్థులు, టీచర్లు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపు ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు కలకలం రేపాయి. దసరా సెలవులు పూర్తయి పాఠశాల పున ప్రారంభం రోజే ఈ ఘటన చోటు చేసుకోవడంతో విద్యార్థులతోపాటు టీచర్లు భయాందోళనకు గురయ్యారు. శనివారం పాఠశాల ఓపెనింగ్ చేయడానికి వచ్చిన సిబ్బంది వరండాలో ముగ్గులు వేసి పసుపు కుంకుమ చల్లి దీపం వెలిగించి పూజ చేసినట్లు గుర్తించారు. వెంటనే ఉపాధ్యాయులకు విషయం తెలియజేయడంతో వెంటనే వాటిని శుభ్రం చేయించారు. కాగా గతంలో కూడా ఇదే తరహాలో గుర్తు తెలియని వ్యక్తులు పావురాన్ని చంపి స్కూల్లోని గంటకు వేలాడదీసినట్లు స్థానికులు చెప్పున్నారు. పాఠశాలకు కాంపౌండ్ లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఉన్నతాధికారులు స్పందించి ఇలాంటివి పునరావృతం కాకుండా పాఠశాలకు కాంపౌండ్ నిర్మించాలని పేరెంట్స్ డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామ గ్రామాన ఘనంగా బతుకమ్మ వేడుకలు
**- సద్దుల బతుకమ్మ ను ఘనంగా సాగనంపిన మహిళలు**

**సూర్య,రాయికల్**



రామ రామ రామ ఉయ్యాలో... రామనే శ్రీ రామ ఉయ్యాలో...చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ...అంటూ మహిళలు బతుకమ్మ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు.రాయికల్ మండలంలోని రామాజీపేట,మైతాపూర్, ఇటిక్యాల,భూపతి పూర్,అల్లీపూర్, బోర్నపల్లి,మూటపల్లి,కొత్తపేట,ఆలూరు, కట్కా పూర్‌తో పాటు మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. రంగు రంగుల పూలతో బతుకమ్మను అలంకరించి ఉయ్యాల ఆటపాటలతో ఉత్సాహంగా మహిళలు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామ పుర వీధుల గుండా బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఆయా గ్రామాల చెరువుల్లో నిమజ్జనం చేశారు.

## ఘనంగా "సద్దుల బతుకమ్మ" వేడుకలు...

**సూర్య మల్యాల**



సద్దుల బతుకమ్మ వేడుకలను శనివారం మండలంలోని పోతారం గ్రామంలో బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభోగంగా నిర్వహించారు.ఉదయం నుంచి మహిళలు యువతులు రంగురంగుల పూలతో బతుకమ్మను పేరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళలో బతుకమ్మను ఒకచోట పెట్టి రామ రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ రామ ఉయ్యాలో అంటూ మహిళలు ఆటపాటలతో అలరించారు. అనంతరం గ్రామంలో చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు, పోతారం సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు, సురేందర్, మహిళలు, యువతులు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన మాటేటి చంద్రశేఖర్ (40) పురుగుల మందు సేవించి ఆత్మహత్యయత్నమ్ చేసి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడు గత నాలుగు సంవత్సరముల నుండి ఫిట్స్ వ్యాధితో బాధపడుతూ ఎన్ని మందులు వాడినా తక్కువ కాకపోవడంతో తన జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డట్టు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కలగానే రిటైర్మెంట్ బెనిఫిట్‌లు...

## - విశ్రాంత ఉద్యోగుల డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలి
## - 7న కలెక్టరేటుల ఎదుట నిరసన - రేవా ఉమ్మడి జిల్లాధ్యక్షుడు కొహెడ చంద్రమౌళి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక విశ్రాంత ఉద్యోగులు గోసపడుతున్నారు. పదవివిరమణ చేసిననాడే ఉద్యోగ ప్రయోజనాలు ఉద్యోగి ఖాతాలో జమచేయాలని చట్టాలు చెబుతున్నా పాలకులు మాత్రం రిటైర్డు ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని రిటైర్డు ఉద్యోగుల సంక్షేమసంఘం ఉమ్మడి జిల్లాఅధ్యక్షుడు కొహెడ చంద్రమౌళి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2024లో పదవివిరమణ చేసిన ఉద్యోగులకు ఏడాదిన్నరగా రెటయిర్మెంటు బెనిఫిట్లు మంజూరు చేయకుండా ప్రభుత్వం జాప్యం చేయడం అన్యాయమని అన్నారు. గ్రాట్యుటి, కమ్యూటేషన్, జిపిఎఫ్,



జిఐఎస్, నగదు సెలవులు వంటి సదుపాయాలు పెండింగులో ఉన్నాయని వాపోయారు. గ్రాట్యుటీ కింద కేంద్ర ప్రభుత్వం రూ.20లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం రూ.16లక్షలు చెల్లించి చేతులు దులుపుకోవడం పట్ల అభ్యంతరం తెలిపారు. పదవివిరమణ ప్రయోజనాలు అందుతాయోలేదోనన్న బెంగతో పలువురు రిటైర్డు ఉద్యోగులు మనోవ్యధకు గురై చనిపోయారని నిస్సహాయత వ్యక్తం చేశారు. 17నెలలపాటు నెలవారిగా డిఏ చెల్లిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం 3నెలలు మాత్రమే చెల్లించి మోసం చేసిందన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమబాటను చేపట్టవలసి ఉంటుందని హెచ్చరించారు. దీనిలో భాగంగా ఈనెల 7న ఉమ్మడి జిల్లాల్లో కలెక్టరేటుల ముందు జరిగే నిరసన ప్రదర్శనలో రిటైర్డు ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకిచర్ల ప్రభాకరరావు, కోశాధికారి కనపర్తి దివాకర్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు నరెడ్ల వెంకట్ రెడ్డి, కోడం వెంకటరాములు తదితరులు పాల్గొన్నారు.

---

## మోడీ పాలనలో దేశం సురక్షితం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



మోడీ పాలనలో దేశం సురక్షితం గా ఉందని ఆయన తీసుకునే సాహసోపేత నిర్ణయాలు దేశాన్ని బలమైన శక్తిగా నిలబెట్టాయని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి ఉద్ఘాటించారు. స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డితో కలిసి మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లాలో అత్యధిక సర్పంచి, ఎంపిటీసి, జడ్పిటీసి స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు అవినీతిలో కూరుకుపోయారని, అక్రమకేసులు పెట్టి బిజెపి కార్యకర్తలను జైళ్ళకు పంపుతున్నారని ఆగ్రహించారు. చర్యకు ప్రతిచర్య తప్పదని స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావుపై నేరుగా మాటలదాడి చేశారు. బిసిలపై కపటప్రేమను కురిపించి రిజర్వేషన్ల అంశానికి ఎగనామ పెట్టారని, బిసిల నుండి వచ్చే ప్రతిఘటనను తప్పించుకోవడానికే పార్టీలో బిసిల రిజర్వేషన్ల నాటకానికి తెరలేపారని ఎద్దేవా చేశారు. పార్టీలో గ్రూపులు, వర్గాలకు తావులేదని, కష్టపడ్డవారికి, గెలుపు గుర్రాలకు టికెట్ దక్కుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో కమలం జెండాను ఎగురవేయబోతున్నామన్న వారు ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు దగ్గరుండి ప్రచారం చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మీస అర్జునరావు, గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్, నల్లా మనోహరరెడ్డి, గంటల రమణారెడ్డి, మేరుగు హనుమంతు గౌడ్, శిలారపు పర్వతాలు, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, కడారి అశోక్ రావు, కోమల్ల మహేష్, కన్నం అంజయ్య, గుర్రాల వీరేశం, అమరగాని ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


---

# ఆడపిల్లల చదువును ప్రోత్సహిస్తే సమాజానికే వెలుగు

## - క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన పాలితం రమ్య యాదవ్ సెంట్రల్ బోర్డ్ టాక్స్ అసిస్టెంట్‌గా పనిచేస్తూనే స్టాఫ్ సెక్షన్ కమాండ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్షలో ఆల్‌ఇండియా స్థాయిలో 882వ ర్యాంక్ సాధించి జీఎస్టీ ఇన్స్పెక్టర్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం దసరా పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన రమ్య యాదవ్‌ను లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ తరఫున ఘనంగా సన్మానించి చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పాలితం సత్యనారాయణ పద్మ యాదవ్ దంపతులు ఎంతో



కష్టపడి తమ కూతురిని చదివించి పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రోత్సహించినందుకు అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టిన రమ్య యాదవ్ గ్రామానికే గర్వకారణమని, యువతకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అలాగే ఆడపిల్లలు చదువులో ముందుకు వస్తే కుటుంబానికే కాక సమాజానికీ గౌరవం పెరుగుతుందని, రమ్య యాదవ్ విజయంతో గ్రామంలోని ప్రతి ఆడపిల్లలో పోటీ పరీక్షల పట్ల ఉత్సాహం పెరుగుతుందని పేర్కొన్నారు. అమ్మాయిల చదువును ప్రోత్సహించడం ద్వారా సమాజం ముందుకు వెళ్తుందని, ఒక ఆడపిల్ల చదివితే ఒక కుటుంబంతో పాటు సమాజానికి వెలుగునిస్తుంది అనే సందేశాన్ని అందరికీ రమ్య యాదవ్ విజయం గుర్తు చేస్తుందని అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ సమాజంలో ఆడపిల్లల చదువును ప్రోత్సహించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని ప్రతినిధులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలవచర్ల మాజీ ఉపసర్పంచ్ వేము కనకయ్య, రమ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

## విధులలో చేరిన అడ్రియాల మేనేజర్ పెంచలయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా హస్తి పెంచలయ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెంచలయ్యను పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా జిఎం కొలిపాక నాగేశ్వరరావు కొత్తగా బాధ్యతలు చేపట్టిన హస్తి పెంచలయ్య శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రాజెక్టు అభివృద్ధికి వారి



అనుభవం ఎంతో ఉపయోగపడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్దన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురామ్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

---

## లక్కీడ్రా... 50 గ్రాముల వెండి విగ్రహం

**సూర్య, సెంటినరీ కాలనీ 07**



కమాన్ పూర్‌లోని సుభాష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది భక్తి శ్రద్ధలతో నిర్వహించబడే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జ శ్రీదేవి–రాజ సాగర్ 50 గ్రాముల వెండి అమ్మవారి ప్రతిమను లక్కీ డ్రా బహుమతిగా కమిటీ సభ్యులకు అందజేశారు. భక్తులలో ఉత్సాహం నింపే ఈ బహుమతి కార్యక్రమం విశేష ఆకర్షణగా నిలిచింది. సుభాష్ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ "ఉత్సవాల నిర్వహణలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో విలువైనది. శ్రీదేవి దాతృత్వం భక్తి భావనకు ప్రతీకగా నిలిచింది" అని తెలిపారు. ఈ సత్కార్యానికి సుభాష్ యూత్ కమిటీ తరఫున బొజ్జ శ్రీదేవి–రాజ సాగర్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మద్యం మత్తులో వ్యక్తి మృతి

**సూర్య ఎలిగేడు**



మండల కేంద్రానికి చెందిన కోడూరి రాజేశం (35) అనే వ్యక్తి మృతి చెందినట్లు ఏఎస్ఐ రామచంద్రం తెలిపారు. ఆయన కథనం ప్రకారం  ఏడాది క్రితం చొప్పదండికి చెందిన యువతితో వివాహం జరిగింది. ఇద్దరు భార్య భర్తలు కరీంనగర్‌లా పనిచేస్తున్న జీవనం సాగిస్తున్నారు. మద్యానికి బానిసై రోజు విపరితంగా మద్యం సేవిస్తూ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించే వాడని పేర్కొన్నారు. శుక్రవారం మద్యం తాగడానికి రాత్రి 10 గంటలకు వెళ్ళాడు. శనివారం ఉదయం వరకు ఇంటికి రాక పోవడం తో చుట్టు పక్కల వెతుకగా ప్రభుత్వ ఉన్ని కేంద్రంలా మృతి చెంది ఉన్నాడని తెలిపారు. ఈ మేరకు మృతుని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్ తెలిపారు.

## ఆర్టీవో ఉద్యోగం సాధించిన భూషత్‌కు ఘన సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ఆర్టీవో ఉద్యోగం సాధించిన భూషత్‌ను వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ సభ్యులు పొందుగల భాస్కర్ రెడ్డి కుమారుడైన భూషత్ రెడ్డి రీజినల్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఉద్యోగం సాధించటం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొట్టే లక్ష్మయ్య మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి చింతపండు రాజమల్లు, కోశాధికారి దీటి సతీష్, కార్యవర్గ సభ్యులైన వి దశరథం,వి రాజమౌళి, డిప్యూటీ గవర్నర్ అన్నాడి వెంకట్ రెడ్డి, వాకర్ ఇంటర్ నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అయిన సయ్యద్ అతీపు,చింతపండు కొమురయ్య,సంతోష్,దూడం కనకయ్య, జి శంకరయ్య,ఆర్ మల్లయ్య,రాజయ్య,ఎం మల్లేశం,జీ మహేష్ పాల్గొన్నారు.

## యునైటెడ్ స్టేట్స్ కాన్సుల్ జనరల్‌ను కలిసిన సింగరేణి సిఅండ్ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్  చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ శనివారం ఇటీవల నియమితులైన యునైటెడ్ స్టేట్స్ కాన్సుల్ జనరల్ లారా ఈ. విలియమ్స్‌ని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛము అందచేశారు. లారా ఈ. విలియమ్స్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో అమెరికా కాన్సుల్ జనరల్‌గా సేవలందించడం నాకు గౌరవంగా భావిస్తు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అమెరికా–భారత భాగస్వామ్యాన్ని మరింత నాణ్యమైన సేవలు అందిస్తామని అని పేర్కొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో శనివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అందంగా పేర్చిన మహిళలు సాయంత్రం వేళలో గ్రామ కూడల్ల వద్ద పెట్టి వాటిచుట్టూ వలయాకరంగా చప్పట్లు కొడుతూ రామ రామ రామ ఉయ్యాలో రామనే శ్రీరామ ఉయ్యాలో ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములాయే చందమామ అంటూ పాటలు పాడుతూ రాత్రి దాకా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా ఆడి పాడారు. తంగేడు, గునుగు, బంతి, కట్ల, చామంతి, పట్టు కుచ్చులు తదితర పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పైన గౌరమ్మను ఉంచి దేవుడి ముందు పెట్టి మొక్కి కూడలి వద్ద ఉంచి మహిళలు అడిపాడీ సమీపంలోని చెరువులు,వాగులు కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేసి పోయి రా బతుకమ్మ.. పోయిరావమ్మ...అంటూ సాగానంపి మహిళలు ఒకరికి ఒకరు సత్తు పిండి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం లోని కల్లెడ గ్రామంలో సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. కల్లెడ గ్రామంలో మహిళలు యువతులు, పిల్లలు సంప్రదాయ దుస్తులతో అందంగా అలంకరణలతో అట పాటల నృత్యాలు చేస్తూ అహుతులను అల్లరింపజేశారు. అలాగే తిప్పన్నపేట, రంగపేట, వెంకట్రావుపేర్, పెంబట్ల కోనాపూరు, తదితర గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను సంతోషాలతో జరుపుకున్నారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా కల్లెడ గ్రామంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ రాజు వివిధ కూడలిలలో బతుకమ్మ ఘాటు వద్ద లైట్స్ ఆరెంజ్ చేసినారు. ప్రధాన కూడలి లో కచ్చిరు వద్ద కల్లెడ పి ఏ సి ఎస్ ఛైర్మెన్ సందీప్ రావు డిజే మెరక్యూర్ డిస్కో లైట్స్ ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో గ్రామ మాజీ సర్పంచ్లు మహేశ్వర్ రావు, అంకతి గంగాధర్, సత్యనారాయణ రావు, ఎంపిటిసిలు పరుశురాం గౌడ్, అంకతి రాజన్న, వార్డు సభ్యులు, గ్రామ కార్బార్ సురేందర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, యువతులు, పిల్లలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలి

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మండలంలోని వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో శనివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఎంపీటీసీ,సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవాలని ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక బడుగు,బలహీన వర్గాల అండగా ఉంటుందని అన్నారు.రాష్ట్రం లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల లోపు నిరుపేద కుటుంబాలకు ఉచిత కరెంట్,ఆరోగ్య శ్రీ పథకం 10లక్షలకు పెంపు,500 లకే గ్యాస్ సిలెండర్ పథకం,నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇల్లు,నీళ్ళు,నిధులు నియామకాలు మీద ఏర్పడ్డ తెలంగాణను గత బిఆర్ఎస్ ప్రభుత్వం తుంగల తొక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిరుద్యోగులందరికీ ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగులను ఉద్యోగులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలలోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కంకణబద్ధలై పార్టీకి పనిచేసి సర్పంచ్,ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంత రాజం,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంక టేష్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంతెన గంగా నర్సయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ శీలం వేణుగోపాల్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పుల్లూరు వెంకటేశ్ గౌడ్,బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, కిషన్ సెల్ మండల అధ్యక్షులు బొల్లే నర్సయ్య,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సమాజ మనుగడలో జనర్నలిస్టులే కీలకం

**2సూర్య ఎలిగేడు**



సమాజ మనుగడలో జర్నలిస్టుల పాత్ర కీలకమని తెలంగాణ అసెంబ్లీ మీడియా అడ్వైజరి కమిటీ సభ్యులు బుర్ర ఆంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం ఎలిగేడు మండల కేంద్రంలో జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాను కప్పి, మెమంటో ను అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజాలకు, ప్రభుత్వానికి మధ్య వారధి గా నిలిచేది పాత్రికేయులేనని పేర్కొన్నారు. ప్రతి మండలం కేంద్రాల్లో ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకొని స్వంత భవనాలను నిర్మించుకోవాలన్నారు.స్థానికి ఎమ్మెల్యే సహకారం తో మండల కేంద్రంలొ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేయాలనిచెప్పారు. ఈ కార్యక్రమం లొ జర్నలిస్టులు కోడూరి కైలాసం, కలువల శంకర్, ముంజంపల్లి కొమురయ్య, రంగు తిరుపతి, బుకాల సారయ్య,మద్దెల సంపత్, ఇరుగురాల ప్రశాంత్, తాటిపల్లి సతీష్ బాబు, ముద్రవేణి సతీష్,ముత్కల శ్రీధర్, చందు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎలిగేడులో నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ ఆలయ నిర్మాణానికి బుర్ర ఆంజనేయులు గౌడ్ రూ. 10వేల నగదు ను విరాళంగా అందజేశారు. అనంతరం గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవతను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఈత చెట్టు పై నుంచి పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన బిటుకు కొమురయ్య గౌడ్ 54 ఈత చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు నిచ్చెన జారీ కింద పడిపోయాడు. దీంతో గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. తోటి గీత కార్మికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గీత కార్మికుడిని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువురు గౌడ సంఘం నాయకులు కోరారు.

# ఎస్ఓటూ జీఎంకి గణ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఎస్వోటూ జిఎంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కె.చంద్రశేఖర్‌ని సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. బోకే అందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీటి చంద్రమౌళి, జీడీకే కోల్ మైన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డి.రమేష్, ఎస్ఓఎం డి.రమేష్ బాబు, అసోసియేషన్ ఆర్జీ-1 ప్రెసిడెంట్ పి.వసంత్ కుమార్, జనరల్ సెక్రటరీ వూట్ల దేవాచారి, ఆర్జీ-1 బిసి లైసన్ ఆఫీసర్ పెరుమాళ్ళ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కోల మల్లేష్, ఇతర బీసీ నాయకులు మోహన్ రావు, కె.రాజేష్ బాబు, బి.పద్మ,డాక్టర్ విష్ణుమూర్తి, సాంబశివరావు, సిహెచ్. రాజన్న, జె.గజేందర్, సత్యనారాయణ, శేషు కుమార్, ఎస్.రమేష్, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి రత్నాకర్ రావు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన పద్మశాలి నాయకులు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రివర్యులు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 98వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పద్మశాలి కులోన్నతి సంక్షేమ సంఘ అధ్యక్షులు గుంటుక ప్రసాద్,ప్రధాన కార్యదర్శి బండ్ల రవికుమార్, పద్మశాలి కులోన్నతి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలి

**- ఆర్ఎస్ఎస్ ప్రాంత సద్భావన ప్రముఖ భూమయ్య**

**సూర్య ఇబ్రహీంపట్నం**



హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలని శక్తివంతమైన హిందూ సమాజం ఉంటేనే విజయం సాధిస్తామని ఆర్ఎస్ఎస్ ప్రాంత సద్భావన ప్రముఖ భూమయ్య అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో జరిగాయి సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తివంతమైన సమాజం కావాలని దేశంలో ఉన్న హిందువులు ఐక్యతగా ఉండాలని అన్నారు ఆర్ఎస్ఎస్ ద్వారా 50 సంస్థలు పనిచేస్తున్నట్లు తెలిపారు. ఒక లక్ష 70000 కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు ఆర్ఎస్ఎస్ ను డాక్టర్ హెడ్గేవర్ స్థాపించారని తెలిపారు. దేశంలో ఇంకా ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అయోధ్యలో రామ మందిరం కోసం ఉద్యమాలు చేపట్టి రామాలయం నిర్మించుకున్నామని అన్నారు స్వదేశీ వస్తువులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు వేదిక అధ్యక్షులు రమేష్ రెడ్డి ఆర్ఎస్ఎస్ ప్రముఖులు మట్టెల రాము గడ్డం మహేష్ పసునూరి భారతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రో. శ్రీనివాస్‌కు పరామర్శ

**- యాదవ సంఘం మండల అధ్యక్షుడు కృష్ణ కాంత్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ యాదవ్ తల్లి గొండ్యాల ఎల్లవ్వ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్, స్థానిక యాదవ నాయకులు శనివారం పరామర్శించారు.

**- బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం అందజేత**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అగ్రహారం దేవయ్య వారం రోజుల క్రితం మృతి చెందాడు. మృతుడు దేవయ్య కుటుంబాన్ని యాదవ సంఘం మండల అధ్యక్షుడు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్ పరామర్శించి 25కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ నాయకులు ఎలుక రాజు యాదవ్ గొడుగు దేవయ్య యాదవ్, బినమేని శ్రావణ్ యాదవ్ మారవెని మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అడ్రియాల సేఫ్టీ ఆఫీసర్‌గా కమలాకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సేఫ్టీ ఆఫీసర్‌గా కటకం కమలాకర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర్ రావు నూతనంగా బాధ్యతలు చేపట్టిన కటకం కమలాకర్ పుష్పగుచ్ఛం మరియు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగా బాధ్యతలు చేపట్టిన కటకం కమలాకర్‌కి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రాజెక్టు అభివృద్ధికి వారి అనుభవం ఎంతో ఉపయోగపడుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురామ్, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పార్టీ అభ్యర్థులను గెలిపించి కార్యకర్తల రుణం తీర్చుకుంటా

## - సమన్వయంతో ముందుకు సాగితే విజయం మనదే - కార్యకర్తల సభలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన గెలుపు వారి గెలుపుగా కష్టించి పని చేసిన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా కార్యకర్తల రుణం తీసుకుంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణ శివారులోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ నాటి కమలాపూర్ నియోజకవర్గమైన నేటి హుజురాబాద్ నియోజకవర్గమైన ప్రజలు ఎప్పుడు నాయకులు ఎవరు ఉన్నా, లేకపోయినా గులాబీ జెండాను ఆదరించారని అన్నారు. అతి త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్ మండలంలో ఉన్న 12 ఎంపిటిసి స్థానాలు, 20 సర్పంచ్ స్థానాలు, ఒక జడ్పీటిసి స్థానాన్ని కారు గుర్తు గెలుస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యేగా తాను పోటీ చేసినప్పుడు తన గెలుపు తమ గెలుపుగా భావించి ఎంతో మంది కార్యకర్తలు శ్రమ చేశారని, ఆ కార్యకర్తల కృషి వల్ల విజయం సాధించి ఎమ్మెల్యేను అయ్యానని అన్నారు. తన విజయం కోసం కార్యకర్తలంతా ఎలా కృషి చేశారో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న అందరి గెలుపు కోసం తాను కృషి చేస్తానని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న రాజకీయ పార్టీలు వర్గ విభేదాలతో సతమతమవుతున్నాయని, కానీ బిఆర్ఎస్ లో మాత్రం కేసీఆర్ వర్గం ఒక్కటేనని అన్నారు. నాటి సిఎం కేసీఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం వివిధ రకాల నిధులతో అనేక రకాల అభివృద్ధి పనులు చేశారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. గ్రామాల్లో వైకుంఠధామాలు, క్రీడా మైదానాలు, రైతు వేదికలు, అంతర్గత రహదారులు ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి జరగడం వలన కేంద్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామపంచాయతీలు ప్రతి ఏడాది 20 చొప్పున ఇస్తే దాన్లో 19 తెలంగాణ వే ఉండడం సిఎం కేసీఆర్ పనితనంకు గుర్తు అని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలలో గులాబీ ప్రభుత్వం కన్నా మెరుగైన ప్రభుత్వం ఏది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్లుగా కళ్యాణ లక్ష్మీ పథకంలో తులం బంగారం ఇవ్వడం లేదని, మహిళలకు స్కూటీలు ఇవ్వడం లేదని, 2500 రూపాయలు ఇప్పటి వరకు ఇవ్వలేదని, కేసిఆర్ కిట్టు, అబ్బాయి పుడితే రూ. 12,000, అమ్మాయి పుడితే రూ. 13,000 అప్పటి ప్రభుత్వం ఇచ్చేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపుతుందన్నారు. యూరియా బస్తాల కోసం 10 సంవత్సరాల క్రితం వరకు రైతులు ఎలాంటి ఇబ్బందులు పడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సిఎం రేవంత్ రెడ్డి చేతగాని పరిపాలన మూలంగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. యూరియా కోసం రోజుల తరబడి, గంటల కొలది భారీ క్యూలు కట్టడమే కాకుండా రాత్రి వేళల్లో యూరియా ఇచ్చే సింగిల్ విండోల వద్ద రైతులు నిద్రించే దుస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల వచ్చిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని వాగ్దానాల గురించి ప్రజలకు తెలియడం కోసం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బాకీ కార్డు విడుదల చేసిందని అన్నారు. ప్రతి గులాబీ సైనికుడు బాకీ కార్డును ప్రతి గ్రామం లోని ప్రతి మనిషికి ప్రతి ఇంటికి ఇచ్చే విధంగా కృషి చేయాలన్నారు.



**- సమన్వయంతో ముందుకెళితే గెలుపు మనదే...**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ సైనికులు సమన్వయంతో ముందుకెళ్ళి కృషి చేస్తే అన్ని స్థానాల్లో గెలుపు మనదేనని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. మారిన రిజర్వేషన్ల వల్ల కొంత మంది కార్యకర్తలకు టికెట్టు రాకుండా అయ్యాయని, మరోసారి అవకాశం వచ్చినప్పుడు వారు పోటీ చేయవచ్చని, ప్రస్తుత పరిస్థితుల్లో సమన్వయ కమిటీ గ్రామీణ ప్రాంతాల్లో పోటీ చేసే అభ్యర్థుల లిస్టును తనకు 7వ తేదీలోగా పంపించాలని అన్నారు. సమన్వయ కమిటీలో కొంత మందికి స్థానం రాలేదని, కార్యకర్తలు తన దృష్టికి తెచ్చారని, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే వారు ఎవరైనా కమిటీలో తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ గులాబీ జెండా ఎగరడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తే హుజురాబాద్ నియోజకవర్గం ఖ్యాతి తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు తెలుస్తుందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎన్ని సీట్లు విజయం సాధిస్తావో అని తనను బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్య నాయకులు హరీష్ రావులు అడిగారని, కార్యకర్తల కృషితో మొత్తం విజయం సాధిస్తామని చెప్పానని అన్నారు. కార్యకర్తలంతా సైనికులుగా కష్టపడి పార్టీ అభ్యర్థుల విజయం కోసం పని చేయాలని కోరారు. కాగా అనారోగ్యంతో మృతి చెందిన హుజురాబాద్ మాజీ జడ్పీటిసి సభ్యులు పడిదం బక్కా రెడ్డి మృతికి సంతాపంగా సభలో మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపు


**- యదా సరస్వతి చూపు సజీవం**

**- సరస్వతి కుటుంబ సభ్యులను అభినందించిన సదాశాయ ఫౌండేషన్**

**సూర్య, ఇల్లందకుంట**



తాను మరణించిన తన కండ్లతో మరొక ఇద్దరికి చూపును ప్రసాదించిన యాద సరస్వతి ఆదర్శప్రాయురాలు అని సదాశాయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి అభినందించారు. ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన సరస్వతి (45) శుక్రవారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందగా ఆమె మృతి విషయాన్ని బంధువుల ద్వారా తెలుసుకున్న మచ్చగిరి నరహరి జిల్లా సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు నేత్రదానంపై వారి కుటుంబసభ్యులకు శనివారం అవగాహన కల్పించడంతో కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించినారు. సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వి ప్రసాద్ టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ కు పంపించి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన, భర్త యాద వీరన్న, కుటుంబ సభ్యులను అభినందించి ప్రశంస పత్రాన్ని అందించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు, లగిశెట్టి చంద్రమౌళి పాల్గొని బంధు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.



# జన్మదిన సందర్భంగా అన్నప్రసాద వితరణ

**సూర్య, కరీంనగర్**



లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో బొక్కల సాయి కిరణ్ పటేల్ జన్మదినం సందర్భంగా బొమ్మకల్ సెంట్రల్ లైటింగ్ ఇటుక బట్టి వద్ద వలస కూలీలకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ కాంటెస్టెడ్ MLA అభ్యర్థి లయన్ పురుమల్ల శ్రీనివాస్, బొక్కల రేణుక-జయరాం, పటేల్ లయన్ చింతల లావణ్య- కిషన్ పటేల్,mjf లయన్ బట్టు రాజేందర్, కాంరెడ్డి నరసింహారెడ్డి, చింతల శివాని, ఎల్టెపు వేణు, కందుల సాగర్, మహేష్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి ఊరేగింపు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని త్రిశక్తి యూత్ అసోసియేషన్, ఆరె వాడ, పాత శివాలయం, ఇప్పల నర్సింగాపూర్‌లో, యాదవ నగర్ కు చెందిన త్రినేత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి విగ్రహాల నిమజ్జన ఊరేగింపు శనివారం రాత్రి భక్తి శ్రద్ధలతో భక్తులు, నిర్వాహకులు నిర్వహించారు.ఈ సందర్భంగా దుర్గాదేవిని అందంగాలంకరించిన వాహనంలో డప్పుచప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ ఊరేగించారు. కాగా త్రిశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి నిమజ్జన ఊరేగింపులో దుర్గాదేవి కథను నాటక రూపంలో చూపడం అందరి ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాదేవి మంటపాల నిర్వాహకులు భాషబోయిన రవి, భాషబోయిన శ్రీధర్, బద్దుల శ్రీధర్, లెంకలపల్లి రవీందర్, నవీన్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# దసరా తిరుగు ప్రయాణ రద్దీని పర్యవేక్షించిన కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**సూర్య, కరీంనగర్**



బతుకమ్మ, దసరా పండగల తరువాత కరీంనగర్ బస్ స్టేషన్ నుండి జేబీఎస్,ఇతరగమ్య స్థానాలకు ప్రయాణీకుల తిరుగు ప్రయాణ రద్దీని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్, కరీంనగర్ రీజనల్ మేనేజర్ బి.రాజు పర్యవేక్షించారు. ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగినన్ని బస్సులు అందుబాటులో వుంచాలని కరీంనగర్ బస్ స్టేషన్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎల్.మల్లేశంకు సూచించారు.ఈ సందర్భంగా కరీంనగర్ రీజియన్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్) ఎస్.భూపతిరెడ్డి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రీజనల్ మేనేజర్ వెంట వున్నారు.

# గ్రామాలలో ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలి

**సూర్య, గంగాధర**



మండలంలోని అన్ని గ్రామాలలో ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలనీ గంగాధర ఎంపివో గౌరీ శంకర్ అన్నారు. మండలంలోని గట్టుభూత్కూర్, ఆచంపల్లి గర్శకుర్తి, రంగారావుపల్లి గ్రామాలలో పర్యటించి మోడల్ కండక్టులో భాగంగా గ్రామాలలో ఫ్లెక్సీలు బ్యానర్లు వాల్ పోస్టర్లు, గోడ రాతలు లేకుండా ఉండాలని సూచించినారు. ఒకవేళ ఇంటి యజమాని అనుమతి ఉంటే సరైన పత్రాలతో అట్టి ప్రతులను సమర్పించాలాన్నారు. సభలు సమావేశాలు, మీటింగులు నిర్వహించాలనుకుంటే మండల తహసిల్దార్, పోలీస్ స్టేషన్లు, సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పవన్, తిరుపతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి మహిళా విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలుగా అంకం శివరాణి

**సూర్య, కరీంనగర్**



తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలైన కవిత కరీంనగర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా వరుసగా 3వ సారి అంకం శివరాణిని నియమిస్తూ ఉత్తర్వులు జారి చేశారు. ఈ నియామకం పట్ల అంకం శివరాణి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో వరుసగా 3వ సారి అప్పగించిన ఈ భాధ్యతకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ఆదేశానుసారం సంస్థ యొక్క ఆశ్రయాలను, సంస్కృతిని, సాంప్రదాయాల అభివృద్ధి పరుస్తూ, సంస్థ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ఈ నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర భాధ్యులకు పేరు, పేరున ధన్యవాదలు తెలిపినారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి కృషి

**సూర్య, వీణవంక**



స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జడ్పీటిసి, ఎంపిటిసి సన్నాహక సమావేశం శనివారం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జడ్పీటిసితో పాటు ఎంపిపి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. స్థానిక ఎంపి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ పరిధిలోని మండలానికి అత్యధిక నిధులు కేటాయించిన సందర్భంగా ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపికి ఓటేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని, భారతీయ జనతా పార్టీ జెండా ఎగర వేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజలలో మంచి వాతావరణం ఉన్నదని, దాన్ని ఓట్లగా మలుచుకొని అత్యధిక ఎంపిటిసి, జడ్పీటిసిల గెలుపు పునాది వేసుకోవాలని, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముదిగంటి సాగర్ రెడ్డి, పుప్పాల రఘు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, మాదుగురి సమ్మిరెడ్డి, గొడుగు వినోద్, సిలివేరు గణపతి, అడిచర్ల రాజు, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రవీందర్, భాస్కర్, ఉడుత కుమార్, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, ఎల్లగౌడ్, విజేందర్ రెడ్డి, ప్రభాకర్, దాట్ల వీరాస్వామి, వెంకటేష్, లింగారెడ్డి, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సంబరాలు**

**- ఆకట్టుకున్న బతుకమ్మ దాండియాలు ఆటపాటలు**

**- వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**





**సూర్య రుద్రంగి**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నంగా మహిళలు కొలిచే గునుగు, తంగేడి పూల పండగ సద్దుల బతుకమ్మ వేడుకలను శనివారం రుద్రంగి మండల కేంద్రంలో కన్నుల పండుగ జరుపుకున్నారు. దసరా పండుగ అనంతరం సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది. మహిళలు తంగేడు, గునుగు, పట్ట కుచ్చులు, బంతి పూలతో పాటు తీరక్క పూలతో అందంగా బతుకమ్మలు పేర్చి మధ్యలో గౌరమ్మను ఉంచి బతుకమ్మలను తీసుకొని గ్రామ ప్రధాన కూడలిలో ఉంచి మహిళలు కోలాటాలు ఆడి పాడారు. గ్రామంలోని బతుకమ్మలను మహిళలు ఇందిరా చౌక్ వద్ద పెద్ద ఎత్తున బతుకమ్మ ఉంచి ఆట పాటలతో సందడి చేయగా దాండియా ఆటపాటలతో సందడి నెలకొంది. మహిళల ఆటపాటలు చూపరులను ఆకట్టుకుంది. అనంతరం మహిళలు బతుకమ్మలతో సామూహికంగా తరలివెళ్లి గ్రామ శివారులోని బతుకమ్మ కుంటలో వెళ్లిరా గౌరమ్మ పోయిరావమ్మా అంటూ పాడుతూ నిమజ్జనం చేశారు. అనంతరం తమతో తెచ్చుకున్న సత్తి పిండిని మహిళలు ఒకరికొకరు ఆయనంగా పంచుకొని సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సొంత గ్రామం రుద్రంగిలో సద్దుల బతుకమ్మ వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జీవన ప్రమాణాలకు ప్రతిరూపమైన బతుకమ్మ పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించడం తెలంగాణ సాంప్రదాయంగా వస్తుంది. మహిళలు పూలనే దేవునిగా కొలిచే ఈ పండుగకు తెలంగాణలో ఎంతో విశిష్టత కలిగి ఉందన్నారు. చిన్న పెద్ద, కులమత బేధాలు తేడా లేకుండా అందమైన బతుకమ్మలతో ఆటపాటల మధ్య ఈ వేడుకలను నిర్వహించుకోవడం చాలా గొప్ప విశేషం అన్నారు. ఈ పూల పండగను స్వగ్రామంలో తాను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ బతుకమ్మ పండగకు మరింత వన్నెతెచ్చామన్నారు. ఈ సందర్భంగా మహిళా తల్లులకు, సోదరిమణులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి రాందాస్ గ్రామంలో ని ప్రధాన కూడలతో పాటు బతుకమ్మ కుంట వద్ద రంగు రంగుల విద్యుత్ దీపాలతో భారీ ఏర్పాట్లు చేయించారు. బతుకమ్మ సంబరాలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సతీమణి మాజీ జెడ్పిటిసి ఆది వనజ పాల్గొని బతుకమ్మలను ఎత్తుకొని వేడుకల్లో మహిళలతో ఆడి పాడి మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మహిళలు కొలిచే అతి పవిత్రమైన పండగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ వేడుకలను రుద్రంగిలో ఇంత ఘనంగా నిర్వహించడం పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం తెలంగాణ సాంస్కృతిక అర్థం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ ఎంపీపీ గంగం స్వరూప రాణి- మహేష్, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత - మనోహర్, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, సామ మోహన్ రెడ్డి, గండి నారాయణ, మాడిశెట్టి అభిలాష్, కొమిరె శంకర్, గంధం మనోజ్, పోగుల మహేష్, ధర్నా మల్లేశం, మంచె రాజేశం, పూదరి మహిపాల్, మహిపాల్ రెడ్డి, ఆకుల గగన్, చెలుకల శ్రీకాంత్, ఎర్రం అరవింద్, ఉప్పులూరి గణేష్, కేసిరెడ్డి నర్సారెడ్డి, ఎర్రం రాజలింగం, మాడిశెట్టి ఆనందం, తో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా ఇలాంటి పవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.









# ఒక్కేసి..పువ్వేసి..చందమామ

**- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు - పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్.**



**సూర్య మెట్‌పల్లి**

డివిజన్ కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహిళలు, యువతులు, చిన్నారులు,అనే తేడా లేకుండా అందరూ బతుకమ్మలను పేరించి వాడవాడలా బతుకమ్మ పాటలు పడుతుండడంతో వీధులన్నీ పూల జాతరను తలపించాయి. ఉదయం నుంచి మహిళలు బతుకమ్మలను పేరుస్తూ కనిపించగా సాయంత్రం లోగిళ్ళన్ని పూల వనాలతో నిండి పోయాయి సాయంత్రం 5 గంటల నుండి వీధు లలో బతుకమ్మలను పెట్టి బతుకమ్మ పాటలు, పడుతూ డీజే పాటలకు యువతులు మహిళలు నృత్యాలు చేస్తూ బతుకమ్మలను వీధుల్లో ఊరే గించారు. వట్టివాగు, పెద్ద చెరువు, వెల్లుల్లా రోడ్డులోని ఒర్రె ఎస్ఆర్ఎస్పీ కెనాల్‌లో బతుక మ్మలను నిమజ్జనం చేశారు.డీఎస్పీ రాములు ,సీ ఐ అనిల్ కుమార్, ఎస్ ఐ కిరణ్ కుమార్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**- తెలంగాణ సంస్కృతి కి ప్రతీక..**

తెలంగాణ సంస్కృతి కి ప్రతీకగా బతుకమ్మ వేడుకలు నిలుస్తాయని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సతీమణి సరోజమ్మ తో కలిసి పేరించిన బతుకమ్మ ను స్వయానా మోస్తూ ఊరేగింపు నిర్వహించి నిమజ్జనం చేసారు.పలు ప్రాంతాల్లో మహిళలతో కలసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## ఓట్ చోరీపై సంతకాల సేకరణ

**- ఈ నెల 17 వరకు పిసిసికి అందజేత**

**- నేడు 60వ డివిజన్ ఇందిరా చౌక్ వద్ద ప్రారంభం**

**- నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**



ఈ నెల 17వరకు ఓట్ చోరీ రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ జరుగుతుందని నగరంలోని అన్ని డివిజన్లలో డివిజన్ కు కనీసం వందకు తగ్గకుండా సంతకాలు చేపడుతామని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు,సుడా చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ లో కూడా చాలా ప్రాంతాలలో ఓట్ చోరీ జరుగుతుందని మొన్న పాదయాత్రలో పీసీసీ అధ్యక్షుడికి ఆధారాలతో చూపించామని అన్ని డివిజన్లలో దొంగ ఓట్లను వెలికి తీస్తామని నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఇందిరా చౌక్ వద్ద 60 వ డివిజన్ నుండి ప్రారంభిస్తున్నామని నరేందర్ రెడ్డి తెలిపారు.ఈ నెల 17 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేసి పిసిసి కి పంపిస్తామని ఈ కార్యక్రమంలో ముఖ్యనాయకులు పాల్గొంటారని నరేందర్ రెడ్డి తెలిపారు.

## లారీ దొంగతనంలో నేరస్తుడికి నాలుగు నెలల జైలు శిక్ష

**సూర్య కరీంనగర్**

లారీ దొంగతనం కేసులో నేరస్తుడికి నాలుగు నెలల జైలు శిక్ష, రూ.300 జరిమానా విధిస్తూ గౌరవనీయ కోర్టు తీర్పు చెప్పింది. కొత్తపల్లి పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేసి, నేరస్తుడిని అరెస్టు చేసి, దొంగిలించబడిన లారీని స్వాధీనం చేసుకోవడంలో విజయం సాధించారు.ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంకు చెందిన సయ్యద్ అలీ(30)ప్రస్తుతం బావుపేటలో నివాసం ఉంటున్న అతను తేదీ: 29.01.2025 పిల్లల రాజుకు చెందిన లారీనీ దొంగలించగా కొత్తపల్లి పోలీసులు దొంగిలించబడిన లారీని స్వాధీనం చేసుకుని, నిందితుడిని అరెస్టు చేశారు. సాక్షుల వాంగ్మూలాలను కోర్టులో సమర్పించడం ద్వారా నేరం రుజువైంది. దీని ఫలితంగా, గౌరవనీయ కోర్టు సయ్యద్ అలీకి నాలుగు నెలల జైలు శిక్ష, రూ.300 జరిమానా విధించింది. ఈ కేసులో సమర్థవంతంగా పనిచేసి, నేరస్తుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి ఇన్స్పెక్టర్ ప్రదీప్, సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్సై) సాంబమూర్తి, కోర్టు కానిస్టేబుల్ మౌనికలను పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

## భూతగాదాలతో అన్నపై తమ్ముళ్ల దాడి

**సూర్య మానకొండూర్ :**



భూత గదాలను మనసులో పెట్టుకొని సొంత అన్నపై తమ్ముళ్లు దాడి చేసిన ఘటన మానకొండూరు మండలం వన్నారం ఆమ్లెట్ కొత్తపల్లి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు బోయిని కుమార్ పై శనివారం ఉదయం పాలు పితకడానికి పొలానికి వెళ్తుండగా రక్తం పంచుకొని పుట్టిన తమ్ముళ్లు బోయిని అంజయ్య,లక్ష్మణ్ లు దారి కాపు కాసి కొచ్చుటి ఇనుప సలాకతో దాడి చేశారు.దీంతో కుమార్ తీవ్రంగా గాయపడ్డాడు.కుటుంబ సభ్యుల సహాయంతో 108 సిబ్బంది క్షతగాత్రుడిని కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, అక్కడి నుంచి ప్రతిమ ఆసుపత్రి నగునూర్ లో చికిత్స పొందుతున్నారు. గత కొన్ని నెలల నుండి అన్నదమ్ముల మధ్య భూతగాదాలు నడుస్తున్నాయని దాన్ని మనసులో పెట్టుకుని తన భర్తను చంపడానికి యత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కుమార్ భార్య లక్ష్మి మానకొండూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది.అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ సిఐ సంజీవ్ కుమార్ తెలిపారు.

## సింగరేణి క్యాంటీన్‌లో ఇంత నిర్లక్ష్యమా...?

**-ఇడ్లీ, సాంబార్‌లో బొద్దింక**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ లోని క్యాంటీన్ లో శనివారం ఉదయం ఇడ్లీ, సాంబార్ లో బొద్దింక ప్రత్యక్షమైంది.ఒక ఉద్యోగి టిఫిన్ చేస్తుండగా బొద్దింక కానరావడంతో ఉద్యోగులు టిఫిన్ చేయకుండా నిరసన వ్యక్తం చేశారు. దీనిపై జీఎం బండి వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

## మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజురాబాద్.**

ఈనెల 5వ తేదీ ఆదివారం మిషన్ భగీరథ 125 ఎమ్.ఎల్.డి. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఎల్ఎండి కాలనీ క్లియర్ వాటర్ పంపింగ్ మెయిన్ లైన్ కు మరమ్మత్తులు కారణంగా నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రామ్ కుమార్ తెలిపారు.మరమ్మత్తుల వల్ల ఉదయం 11:00 నుండి సాయంత్రం 07:00 వరుకు నీటి సరఫరా అంతరయం కలుగుతుందని, ఈ కారణంగా మానకొండూర్,హుస్నాబాద్,హుజూరాబాద్ నియోజకవర్గంలోని మండలాలలో నీటి సరఫరా నిలిపివేయబడుననీ ఆయన తెలిపారు. ప్రజలకు కలిగే అసౌకర్యం ను గమనించి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# జాతి మరువని మహా నేత రత్నాకర్ రావు-జయంతి సభ లో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల టౌన్.**

తెలుగుజాతి మరువని మహానేత స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ,ధర్మాదాయ,రిజిస్ట్రేషన్ల శాఖ మాత్యులు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 98వ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణం సమీపంలోని పశువైద్య కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో కృష్ణారావు మాట్లాడుతూ జువ్వాడి రత్నాకర్ రావు నిస్వార్ధ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనమని పూర్వ బుగ్గారం నియోజకవర్గం అభివృద్ధిలో జువ్వాడి రత్నాకర్ రావు పాత్ర ఎనలేనిదని ఎన్ని తరాలు మారినా వారి సేవలు చిరస్మరణీయమని అన్నారు. కోరుట్ల పట్టణంలో గతంలో ఎవ్వరు చేయని అభివృద్ధి చేశారని, క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరు జువ్వాడి రత్నాకర్ రావు అని అన్నారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులతో పాటు ప్రజలకు అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు



పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరమ్ చంద్ మాట్లాడుతూ 1998లో అప్పటి మెట్పల్లి శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలలో జువ్వాడి రత్నాకర్ రావు కథలపూర్ మండలానికి ఇన్చార్జిగా వ్యవహరించి అహర్నిశలు శ్రమించి అత్యధిక మెజారిటీ తీసుకువచ్చారని ఆ సమయంలో తాను వారి క్రమశిక్షణను దగ్గర నుండి చూశానని ఉదయం ఎనిమిదిన్నరకు పార్టీ కార్యాలయానికి హాజరై రాత్రి పదిన్నర వరకు పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలతో మమేకమై పనిచేసేవారని అన్నారు. తమ తల్లి స్వర్గీయ కొమిరెడ్డి జ్యోతక్క జువ్వాడి రత్నాకర్ రావులో ఉన్న ఆత్మీయత గురించి తరచుగా చెప్పేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల,మల్లాపూర్,ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి,అంతర్పుల పుష్పలత నరసయ్య, బోరిగం రాజు,మాజీ అధ్యక్షుడు బోయినపల్లి సత్యనారాయణ రావు,కోరుట్ల పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు తిరుమల గంగాధర్,కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ,గడ్డం వెంకటేష్ గౌడ్,శంకర్ గౌడ్,నయీం,వసీం, కయ్యుం,అల్లూరి మహేందర్ రెడ్డి,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి,కోరుట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ లు శీలం వేణుగోపాల్,అన్నం లావణ్య అనిల్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి,రాజోజి భూమయ్య,నేమురి భూమయ్య, పుప్పాలప్రభాకర్, వెంకటేశ్వరావు,గోవిందరం అశోక్,కోటగిరి వెంకటస్వామి,నేరెళ్ల దేవేందర్, నల్ల రాజన్న, ఎల్లల జలపతి రెడ్డి, శ్రీరాముల అమరేందర్, కిరణ్,కంది బుచ్చిరెడ్డి, నాగునూరి గంగాధర్ గౌడ్,సర్కేలా నరేష్, జనార్ధన్,సైదు గంగాధర్, రిజ్వాన్, రియాజ్,చింత రూపలత, అశోక్, కమ్యూనిస్టు నాయకులు సుతారి రాములు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులదే గెలుపని ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీ అభ్యర్థులదే హవా అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ అధిక ఎంపీటీసీ స్థానాలు గెలుచుకుని ఎంపిపి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని తెలిపారు. జడ్పిటీసీ స్థానాన్ని కూడా గెలుచుకుంటుందని తెలిపారు. టిక్కెట్లు ఎవరికి వచ్చిన కార్యకర్తలు అందరూ కూడా సమిష్టిగా పనిచేయాలని సూచించారు. పార్టీ విజయానికి



కార్యకర్తలు వెనుకంజ వేయకుండా పనిచేయాలని అన్నారు. పార్టీకి వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ జిన్నారం విద్యాసాగర్, మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి,మండల ఎన్నికల ప్రబారి జాడి బాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి,ఉప్పు శ్రీనివాస్ పటేల్,దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొలపురి రమేష్, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, యువ మోర్చా మండల అధ్యక్షులు దురుశెట్టి రమేష్,సీనియర్ నాయకులు జిట్టవేని అంజిబాబు, కట్ట రవీందర్,బద్ధం లక్ష్మ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కారుపాకల అంజిబాబు,కళ్లెం శివ,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శిలు ఎడవెల్లి లక్ష్మణ్,దయ్యాల రాజు,ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్, మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, మునిగంటి శ్రీనివాస్ చారి,వేముల రమేష్, మాదం శివ,శక్తి కేంద్రం ఇంచార్జి లుబూత్ కమిటీ అధ్యక్షులుఎంపీటీసీ జడ్పీటీసీ ఆశావహులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి వైభవం - కోరుట్లలో ఘనంగా పదసంచలన్

**సూర్య కోరుట్ల టౌన్**



భారత మాతకు సతత సేవ చేస్తున్న రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (RSS) శతజయంతి ఉత్సవాల్లో భాగంగా,కోరుట్లలో శనివారం జరిగిన పదసంచలన్ మహోత్సవం చరిత్రలో నిలిచిపోయే విధంగా అద్భుతంగా జరిగింది. సుమారు 2000 స్వయంసేవకులు పూర్ణ గణవేష్‌లో, క్రమశిక్షణతో,ఒకే లయలో అడుగులు వేసి భారత మాతకు అంకితం అయిన జాతీయ గర్వయాత్రగా మార్చారు. రూట్‌లో ప్రజలు ఇరువైపులా నిలబడి, స్వయంసేవకులపై పూల వర్షం కురిపిస్తూ ఆ మహోత్సవాన్ని మరింత వైభవోపేతంగా తీర్చిదిద్దారు. పదసంచలన్ మార్గం దుర్గా దేవాలయం నుంచి ప్రారంభమై, నంది చౌక్,బస్‌స్టాండ్ నుండి కార్గిల్ చౌక్,గాంధీ రోడ్,వెంకటేశ్వర దేవాలయం,శాఖ గ్రంథాలయం,తిరిగి కాలేజీ గ్రౌండ్ దుర్గా దేవాలయం వద్ద ముగిసింది. ఈ మహోత్సవం అందించిన సందేశం మన అడుగులు ఒకే లయలో పడ్డప్పుడు,మన ఏకత్వం జగమం తా గర్జిస్తుంది మన క్రమశిక్షణే మన బలం, మన విలువలే మన గౌరవం ప్రతి స్వయంసేవక్ అడుగు జాతి గర్వాన్ని ప్రతిధ్వనింపజేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి స్వయంసేవక్, ప్రజలు, నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు. ఈ మహోత్సవం కోరుట్ల చరిత్రలోనే కాదు,జాతి గర్వయాత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది.



# శ్రామిక మహిళ సమన్వయ సదస్సు కరపత్ర ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**




అక్టోబర్ 5 6 తేదీల్లో సిర్పూర్ కాగజ్ నగర్ లో జరిగే శ్రామిక మహిళ సమన్వయ కమిటీ రాష్ట్ర సదస్సుల్ని విజయవంతం చేయాలని కరపత్రాలను సిరిసిల్ల సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. సిఐటియు ఆధ్వర్యంలో బివై. నగర్ లోని కామ్రేడ్ అమృత్ లాల్ శుక్లా కార్మిక భవన్ లో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ,శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ సూరం పద్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలతో పాటు శ్రామిక మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు ఆర్థిక,సామాజిక అణచివేత,పని భద్రత,వేతనాలు లేని శ్రమ తదితర సమస్యలపై సిఐటియు శ్రామిక మహిళ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతుందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న నయా ఉదారవాద విధానాలు కార్పొరేట్ –మతోన్మాదుల ప్రయోజనాల కోసం దోహదపడుతున్నాయని ఈ విధానాల వలన మహిళలు మరింత హీన స్థితికి దిగజారిపోతున్నా రని మహిళల శ్రమను గౌరవించకపోవడం,శ్రమకు తగిన వేతనాలు నిర్ణయించకపోవడం,రాత్రి శక్తులలో మహిళలు చేత పని చేయాలని షరతులు పెట్టడం,లైంగిక వేధింపులపై తగిన చర్యలు తీసుకోకపోవడం వలన శ్రామిక మహిళలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నార ని అన్నారు. శ్రామిక మహిళల సమస్యలను పరిష్కరించుకోవడం వారి హక్కులను కాపాడుకోవడం కోసం భవిష్యత్తు ఉద్యమ పోరాట కార్యక్రమం రూపొందించుకోవడం కోసం శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర సదస్సు అక్టోబర్ 5,6 తేదీలలో రెండు రోజులపాటు ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్నగర్ జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి సదస్సుకు రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా సమన్వయ కమిటీ నాయకులు పాల్గొనడం జరుగుతుందని సదస్సు జయప్రదానికి జిల్లాలోని శ్రామిక మహిళలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, సందుపట్ల పోచమల్లు,లలిత,ఇందిరా,ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఎండి ప్రాజెక్ట్ పూడిక తీత పనులను పరిశీలించిన టీజీఎండిసి వీసీ.యండి.

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా తిమ్మపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎల్ఎండి ప్రాజెక్ట్ పూడిక తీత పనులలో భాగంగా టీజీఎండిసి వీసీ,యండి భవేష్ మిశ్రా ఐఏఎస్ కొత్తపల్లి గ్రామంలోని ఇసుక రీచ్ ను పనులను పరిశీలించి ప్రభుత్వ పరంగా అని అనుమతులతో ప్రభుత్వ పరంగా విధి విధానాలకు లోబడి పని చేయాలని ఎమోట్ డ్రెడ్గింగ్ ప్రవేట్ లిమిటెడ్ యాజమాన్యానికి చెప్పడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మైనింగ్ ఏజీ వెంకటేశ్వర్లు టీజీఎండిసి కరీంనగర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ హెచ్. వినయ్ కుమార్ పెద్దపెల్లి జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజు ఇరిగేషన్ ఎస్సీ పెద్ది సురేష్ స్థానిక ఏంఆర్వో కర్ర శ్రీనివాస్ రెడ్డి అలాగే రెవెన్యూ మరియు ఇరిగేషన్ మైనింగ్ టీజీఎండిసి అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసిన టీజీఎండిసి వీసీ.యండి.

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా టీజీఎండిసి వీసీ.యండి. భవేష్ మిశ్రా కలెక్టర్ పమేలా సత్పతిని కరీంనగర్ కలెక్టరేట్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు.



# మానకొండూరులో ఆరు జడ్పీటిసి స్థానాలు బీఆర్ఎస్వే

## - కవ్వంపల్లి ఎన్నికల కోడ్ ఉల్లంఘించి రామ్ లీలా కార్యక్రమంలో పాల్గొన్నారు
## - ఎమ్మెల్యేకు ఎన్నికల కోడ్ వర్తించదా..? - మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



**సూర్య, తిమ్మాపూర్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో మానకొండూర్ నియో జకవర్గంలో ఆరు జడ్పీటిసి స్థానాలను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని మాజీ ఎమ్మెల్యే రస మయి బాలకిషన్ ధీమా వ్యక్తం చేశారు. మాన కొండూరు నియోజకవర్గంలోని తిమ్మాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావుతో కలిసి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శనివారం సాయంత్రం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరు పై ప్రజలు ఆగ్రహంతో ఉన్నా రని ఆరోపించారు. రిజర్వేషన్ పై విధి విధానాలు చర్చించకుండానే నోటిఫికేషన్ విడుదల చేశారని విమర్శించారు. రిజర్వేషన్ లపై కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదనీ, బతుకమ్మ వేడుకల్లో కనీసం లైటింగ్ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు గందరగోళంగా తయారయ్యాయని పేర్కొన్నారు. కోర్టు మాటలను కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెడుతోందన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణపై మాజీ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశారు. రాం లీలా పేరుతో.. ఎమ్మెల్యే కవ్వంపల్లి కోటి 10 లక్షలు వసూలు చేశారని ఆరోపిం చారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట తీరు మార్చు కో.. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు ఎమ్మెల్యే లీలలు త్వరలోనే బయటపెడతానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల కోడ్ ఉల్లంగించి.. రాంలీలా వేడుకలో పాల్గొ న్నారనీ,ఎమ్మెల్యేకు ఎన్నికల కోడ్ వర్తించదా అని ప్రశ్నించారు. మానకొండూర్ నియోజకవర్గంలో జడ్పీటిసి ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ కైవసం చేసు కుంటుందన్నారు. మానకొండూరులో కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులే కరువయ్యారనీ, కాంగ్రెస్కి డిపాజిట్ దక్కే పరిస్థితి లేదనీ ఆరోపించారు. కాంగ్రెస్ ఒక్క జడ్పీటీసీ, ఎంపీపీ సీటు గెలిచినా తాను మళ్ళీ పోటీ చేయనని రసమయి స్పష్టం చేశారు. తన తల్లిదండ్రులు దేవతలని, నీ తల్లి దండ్రుల్లా తన తల్లిదండ్రులు దేవతలని అలాంటి తన తల్లిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం ఏమి టని రసమయి ప్రశ్నించారు. తన తల్లికి కవ్వం పల్లి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# మండలంలో కాషాయ జెండాను ఎగురవేద్దాం...

## - బీజేపీ సమావేశంలో నాయకుల పిలుపు

**సూర్య, తిమ్మాపూర్**

6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను, టీఆర్ఎస్ అవినీతి పాలనను ప్రజలకు వివరించి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కాషాయపు జెండా ను ఎగురవేయాలని శనివారం కొత్తపల్లి లో జరిగిన బీజేపీ ముఖ్య నాయకుల సమావే శంలో తీర్మానం చేసుకొని కార్యకర్తలకు పిలు పునిచ్చారు. మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీ శ్వర చారి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నేతలు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఆశావాహు లతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి హాజరైన ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశా రు. గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్,టీఆర్ఎస్ పార్టీలు చేసిందేమిలేదని విమర్శించారు. 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని వారు తెలిపారు. గ్రామ పాలన వ్యవస్థ కాంగ్రెస్ పాలన లో అస్తవ్యస్తంగా మారిందన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల సమయం కావస్తున్న పంచా యతీలకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిం చడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయ పడుతుందన్నారు. ఎందుకంటే 6 గ్యారంటీలు, లెక్కలేని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. పార్టీలపై ప్రజానీకానికి విశ్వాసం లేదని, ఎవరు ఆ పార్టీలను నమ్మేస్థితిలో లేరని తెలిపారు.డబుల్ బెడరూమ్ ల మంజూరు లో ప్రతీ గ్రామం లో పేద ప్రజానీకానికి చాలా వివక్ష జరిగిందని పేర్కొన్నారు. పెన్షన్ల మంజూరు గురించి ప్రభుత్వం మర్చిపోయిందని ఆరోపిం చారు. గ్రామాల్లో కేంద్ర మంత్రి నిధుల ద్వారా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బీజేపీ ప్రజలు ఆదరిస్తున్నారని ఇందుకు లోగడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఎందుకు నిదర్శన మన్నారు. ప్రజలు బిజెపిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయలన్నారు. జరగ బోయే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల సమరంలో కాషాయ జెండా రెపరెపలాడించడా నికి తగిన కార్యచరణతో ముందు కొనసాగాలని తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# MENTAL HEALTH & WELL BEING పై అవగాహన ర్యాలీ

**సూర్య, కరీంనగర్**

లయన్స్ ఇంటర్నేషనల్ ఇచ్చిన పిలుపు మేరకు “MENTAL HEALTH & WELL BEING” పై అవగాహన కలిపించడానికి శనివారం తెలంగాణ చౌక్ నుండి స్థానిక లయన్స్ క్లబ్బుల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ ని లయన్స్ జిల్లా గవర్నర్ సింహరాజు కోదం డరామ్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ఆరోగ్యం ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, మనసులో కలిగే ఆలోచనలు, భావాలు, ఒత్తిడులను సక్రమంగా నియంత్రిం చుకోవడమే మానసిక ఆరోగ్యం. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడం, సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం, ఇతరులతో సుహృ




ద్భావ సంబంధాలు కలిగి ఉండటం all these are signs of మానసిక శ్రేయస్సు అని, చిన్న చిన్న విషయాలకు వయస్సుతో నిమిత్తం లేకుం డా ప్రతివారూ ఒత్తిడికి Stress లోనై జీవితాన్ని పాలించుకుంటున్నారని, అందుకే Stress, Anxiety, Depression వంటి వాటిని అదుపులో ఉంచుకోవాలని సూచించినారు. అంతర్జాతీయంగా లయన్స్ క్లబ్స్ “మానసిక ఆరోగ్యం” పై అవగాహన కార్యక్రమాలు వారం రోజులపాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు, మహిళలకు, వృద్ధులకు అన్ని తరగతుల వారికి వారం రోజుల పాటు ప్రతి రోజు యోగా, ధ్యానం, అవగాహన కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతుంది తెలిపి నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు మల్టిపుల్ చైర్మన్ హనుమండ్ల రాజి రెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ వాసుదేవ రెడ్డి, కోశాధికారి గాలిపెల్లి వెంకట్, GLT కోఆర్డినేటర్ ఇనుగుర్తి రమేష్, ప్రోగ్రాం చైర్మన్ సింగమరాజు, చీఫ్ కోఆర్డినేటర్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి, రీజియన్ చైర్ పర్సన్ సంపత్ కుమార్, కంటే శంకర్, జోన్ చైర్మన్లు, క్లబ్బు అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు,దాదాపు వంద మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

**సూర్య, సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపల్లి ,పెంబట్ల,కోనాపూర్,పోచంపేట, అర్పపల్లి,నాగునూరు, లచ్చక్కపేట,రంగపేట,ధర్మనాయక్ తండ గ్రామాల్లో శనివారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.మహిళలు బతుకమ్మలను అందంగా ముస్తాబు చేసి కోలాటాలు ఆడుతూ గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపుగా వెళ్ళి గ్రామ శివారులో గల చెరువులలో నిమ జ్జనం చేశారు.అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినం ఇచ్చుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.బతుకమ్మ వేడుకలకు ఆయా గ్రామాల అధికారులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.

# బిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక

## - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పాడి

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో బిజెపి పార్టీ నుండి స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీణవంక మం డలంలోని వల్భాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘం మాజీ ప్రెసిడెంట్ వడ్లకొండ చిరంజీవి, బిజెపి బూత్ ప్రెసిడెంట్ బుర్ర రామస్వామి, గౌడ సంఘం మాజీ ప్రెసిడెంట్ మోటపోతుల చంద్రమౌళి, తాళ్లపల్లి శ్రీనివాస్ క్యాబ్, తాళ్లపల్లి శ్రీనివాస్, బుర్ర రాజేష్, బుదిగె శ్రావణ్ కుమార్ లను కామిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాయమల్ గౌడ్, మాజీ ఎంపిటిసి వెంకట స్వామి, మాజీ ఉప సర్పంచ్ రాజేందర్, యాదవ సంఘం ప్రెసిడెంట్ కన్వీనర్ తిరుపతి, కాంతాల సమ్మిరెడ్డి, నలబాల రాజేష్, దావ నరసింహా రెడ్డి, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఐఎన్టియుసి నేతలు సంజీవరెడ్డి, జనక్ ప్రసాద్

**సూర్య-గోదావరిఖని**



కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని శనివారం హైద రాబాదులో ఐఎన్ టియుసి జాతీయ అధ్యక్షులు జి.సంజీవ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్, ఐఎన్ టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ కలిసి పలు కీలక అంశాలను చర్చించారు బొగ్గు గని కార్మికుల సంక్షేమం, బొగ్గు పరిశ్రమలకు సంబంధించి జాయింట్ ద్వైపాక్షిక కమిటీ (జెబిసిసిఐ) కి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ఐఎన్ టియుసి దేశంలోనే అతి పెద్ద కార్మిక సంఘమని, జెబిసిసిఐ లో ఉన్న అన్ని కమిటీలలో ఐఎన్ టియుసి ప్రతినిధులను చేర్చాలని కేంద్ర మంత్రిని సంజీవరెడ్డి కోరారు. బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్య లను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు ఇట్టి అవకాశాన్ని కల్పించాలని కోరారు. వెంటనే మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ కోల్ ఇండియా ప్రతినిధుల తో మాట్లాడి జెబిసిసిఐ లోని అన్ని కమిటీలలో ఐఎన్ టియుసికి ప్రాతిని ధ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు కొత్త బొగ్గు బ్లాకులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, సంస్థ క్రిటికల్ మినరల్స్ మైనింగ్ రంగంలో విస్తరించడానికి కేంద్రం నుంచి అవసరమైన సహకారం అం దించాలని ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ కేంద్రమంత్రిని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ సత్యజిత్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ఆర్.డి.చంద్రశేఖర్ ఉన్నారు.